ANDHRA JYOTI. VIJAYAWADA Regd No H. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones 74212. 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

సంపుటి 14
సంచిక 51

విజయవాడ, ఆగస్టు 21, 1973 మంగళవారం

4 పేజీలు
16 పైసలు

122896

డబ్బుకోసమేనా మా చింత? మార్గదర్శి ఉన్నది మా చింత!

మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు * సికింద్రాబాదు * విజయవాడ * విశాఖపట్నం * గుంటూరు

ఇండో-పాకిస్తాన్ చర్చలలో ప్రతిష్టంభన కొనసాగింపు?

"ఏదో ఒక ఫలితంవైపు మొగ్గు" చూపుతున్నట్టు రెండవరోజు సంప్రతింపుల తరువాత హక్సర్ వ్యాఖ్య

లావోస్ ప్రభుత్వంపై తిరుగుబాటు వైఫల్యం

విమాన ప్రమాదంలో మాజీ జనరల్ మృతి

వియంటియన్, ఆగస్టు 20— లావోస్ వైమానిక దళం మాజీ ప్రధానాధికారి నాయకత్వాన కొన్ని వేనల నేటి తెల్లవారుజామున జరిపిన తిరుగుబాటులో రాయల్ లావోషియన్ ప్రభుత్వాన్ని కూల దోయడానికి చేసిన ప్రయత్నం విఫలమైనట్టు అమెరికన్ ఎంబసీ ప్రతినిధి తెలియచేశారు.

తిరుగుబాటు నాయకుడైన బ్రిగేడియర్ జనరల్ ఖాంతోమా తిరుగుబాటు జరిపిన సమయంలో వియంటియన్ మీదుగా తాను నడుపుతున్న ట్ 28 హైడ్రో-బాంబర్ కూలిపోగా దుర్మరణం చెందినట్టు అయన ప్రకటించారు.

పరిస్థితి ప్రశాంతంగా వున్నదని కూడా అమెరికన్ ఎంబసీ అధికారి చెప్పారు.

లావోస్ ప్రధాని సౌవన్న ఫౌమా ఒక మిలిటరీ రేడియో స్టేషన్ ద్వారా ఒక ప్రకటనచేశారు. తిరుగుబాటు విఫలమైనదని, కొందరు తిరుగుబాటు నాయకులు పట్టుబడ్డారని అయన తెలియజేశారు.

వియంటియన్ నగరానికి దక్షిణంగా సుమారు పద్నాలుగు కిలోమీటర్ల దూరంలో వున్న జెనాయ్-మో వైమానిక స్థావరంపై జనరల్ ఖాంతోమా సేనలు బాంబుల వర్షం కురిపించాయని, కనీసం ఇద్దరు పౌరులు మరణించి వుంటారని లావోస్ అధికారులు చెప్పారు. జెనాయ్-మో అయిదవ మిలిటరీ దళానికి ప్రధాన స్థానం.

ప్రిన్స్ సౌవన్న ఫౌమా అయన మంత్రివర్గం సభ్యులు జనరల్ ఖాంతోమా దుర్మరణంపాలు కావడానికిముందు, సైనిక స్థావరంలో తమ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వవర్గాలు తెలియజేశాయి.

మా సేనలలో అధికభాగం మధ్యాహ్నం అయ్యేసరికి ఖాంతోమాకు తిరోగమించినట్టు ఎంబసీ అధికారులు చెప్పారు

ప్రిన్స్ సౌవన్న ఫౌమా సాయుధ బలాల పురోగమనం

మితవాది నాయకుడైన మాజీ లావోషియన్ జనరల్ నాయకత్వాన తిరుగుబాటు జరిగిన తర్వాత కొలవగంటలలోనే ప్రభుత్వ సేనలరంగంలో ప్రవేశించి తిరుగుబాటుదారుల ఆధీనం లోనున్న ఏమాన్నాళయం దిశగా పురోగమించినట్టు వియంటియన్ నగరశివార్లలో చెదురుమదురుగా పోరాటం చెలరేగినట్టు ప్రత్యక్షసాక్షులద్వారా తెలుస్తున్నది.

తొలివార్తలు

వియంటియన్, ఆగస్టు 20 — లావోస్ వైమానిక దళం మాజీ ప్రధానాధికారి నాయకత్వాన తిరుగుబాటు జరిగినట్టు ఈ ప్రకటన వైమానికదళం వేకుజామున తిరుగుబాటు జరిగినట్టు అలిపర్చింది.

తిరుగుబాటు వేనలకు మాజీ వైమానిక దళం జనరల్ ఖాంతోమా నాయకత్వం వహిస్తున్నట్టు తొలివార్తలు సూచిస్తున్నాయి. వైమానికదళం సభ్యులు పోలీసులు. ప్రభుత్వోద్యోగులు తిరుగుబాటులో పాల్గొన్నారు.

బాంకాక్ నుంచి యు పి ఐ ఇలా తెల్పుతున్నది:

లావోషియన్ నేషనల్ రేడియో ద్వారా "రివల్యూషనరీ కమిటీ" చేసిన ప్రకటన ప్రకారం తిరుగుబాటు సేనలు జనరల్ ఖాంతోమా నాయకత్వంలో వున్నాయని. అయన రాయల్ లావో వైమానిక దళం మాజీ కమాండర్ అని తెలియవచ్చింది. జనరల్ ఖాంతోమా ఇటీవల వరకు థాయ్‌లాండ్‌లో ప్రవాసంలో వున్నారు.

జనరల్ ఖాంతోమా సేనలు నేటి ఉదయం సుమారు ఛాన్సు గంటలకు థాయిలెండ్‌నుంచి లావోస్‌లో ప్రవేశించినట్టుకూడా ఈ ప్రకటన తెల్పుతున్నది

లావోస్ వైమానికదళం, పోలీస్ మొత్తం జాతిని తమ అదీనంలో కి తీసికొన్నవని ప్రకటిస్తూ ప్రజలందరు ప్రశాంతచిత్తులై మెలగాలని విజ్ఞప్తి చేసినట్టుకూడా ఈ ప్రకటన పేర్కొన్నది

తిరుగుబాటు వైమానికదళాలు వియంటియన్‌లోని విమానాశ్రయాన్ని స్వాధీనం చేసికొన్నాయని, పౌరసరఫరాల కార్యాలయాలు కూడా తిరుగుబాటుదారుల ఆధీనంలోకి వచ్చాయని ఈ ప్రకటన పేర్కొన్నది.

శ్రీ స్వర్ణసింగ్, శ్రీ ధార్‌లతో పాక్ ప్రతినిధివర్గం నాయకుని సమావేశం

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అజీజ్ అహ్మద్ నేటి ఉదయం ఇక్కడ ప్రణాళిక మంత్రి శ్రీ డి. పి. ధార్‌ను, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ఇప్పటికి మొత్తం ఆరు గంటలసేపు చర్చలు కొనసాగినప్పటికీ, ఇండియా, పాకిస్తాన్‌లమధ్య మానవతా సమస్యల పరిష్కారంలో ఎట్టి పురోగతి కనిపించలేదు.

1971 యుద్ధంవల్ల ఏర్పడిన మానవతా సమస్యల పరిష్కారానికి ఉభయదేశాలమధ్య అధికారస్థాయి చర్చలు నేడు రెండవరోజు కూడా కొనసాగినవి.

నేటి సాయంత్రం గంటంబావు చర్చల తరువాత భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పి. ఎన్. హక్సర్ మాట్లాడుతూ, చర్చలు ఏదో ఒక ఫలితంవైపు మొగ్గు చూపుతున్నవని వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు అజీజ్ అహ్మద్ భారత ప్లానింగ్ మంత్రి శ్రీ ధార్‌తోను, విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌తోను వేరుగా చర్చలు జరుపుతున్నందున నేటి ఉదయం అధికారుల స్థాయి చర్చలు జరగలేదు.

చర్చలు విఫలమైనవా అన్న ప్రశ్నకు శ్రీ హక్సార్, అజీజ్ అహ్మద్ ఉభయులు కూడా లేదని సమాధానం చెప్పారు.

చర్చలలో పురోగతి వున్నదా అని అడిగిన ప్రశ్నకు రెండు తిరిగి సమావేశ మవుతున్నాము. అది పురోగతి కాదా అని శ్రీ హక్సర్ జవాబిచ్చారు

శ్రీ అజీజ్ అహ్మద్ రేపు ప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలు జరుపుతారు.

తొలి వార్తలు

ఒక రోజు విరామం పిమ్మట నేడు ఇండో-పాకిస్తాన్ చర్చలు తిరిగి ప్రారంభం కావడానికి ముందు తీవ్రమైన వాతావరణం కానవచ్చింది.

ప్రస్తుతం ఇక్కడ భారత, పాకిస్తాన్ ప్రతినిధివర్గాల మధ్య చర్చలు జరుగుతున్న సందర్భంలో ఈ సమావేశాలు జరిగాయి.

శ్రీ అజీజ్ అహ్మద్ మొదటిసారి శ్రీ ధార్‌తో 90 నిమిషాలపాటు సమావేశం జరిపారు. అయన తర్వాత సౌత్ బ్లాక్‌కు వెళ్ళి అక్కడి శ్రీ స్వర్ణసింగ్‌ను కలుసుకున్నారు;

శ్రీ అజీజ్ అహ్మద్‌తో సమావేశం తర్వాత శ్రీ ధార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, భారత, పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు ప్రస్తుతం పరిశీలిస్తున్న విషయాలపై ఉభయ దేశాల దృక్పథాలను పరస్పరం అవగాహన చేసికొనడానికి తాము ప్రయత్నించినట్టు తెలియజేశారు

తాము ప్లానింగ్ కమిషన్‌లో వ్యక్తులను స్వీకరించినప్పటి నుంచి ఆర్థిక వ్యవహారాలపైనవే తన దృష్టిని ప్రధానంగా కేంద్రీకరిస్తున్నప్పటికీ తనకు అత్యంత ప్రీతిపాత్రమైన సబ్జెక్టు ఇదియే, పాకిస్తాన్‌ల మధ్య, జాతీయతకు మొత్తం ఉపఖండంలో సుస్థిర శాంతి నెలకొల్పడమే సాధించడానికి విస్తృతవరకు రాజీపడటంలో అవగాహనే అవసరమని కొల్పలేదని శ్రీ ధార్ చెప్పారు.

ఈ లక్ష్యంతో నే తాను పాకిస్తాన్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ అజీజ్ అహ్మద్‌తో అయన సహకారులతో చర్చలు జరపడం జరిగింది. శ్రీ ధార్ అన్నారు

ప్రస్తుత చర్చలు వెల్లడించ కూడాలని

(మిగతా 2 వ పేజీలో)



గిద్దలూరులో ప్రభుత్వ ఆసుపత్రికి గవర్నర్ సలహాదారు శ్రీ పరీన్ శంకుస్థాపన చేసినప్పటి చిత్రం

శ్రీ మాధవరెడ్డి నివేదికను వెల్లడించరట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— కడప కొల్పుల సంఘటన గురించి న్యాయమూర్తి శ్రీ మాదవరెడ్డి నివేదికను ప్రభుత్వం బహిరంగపరిచే అవకాశంలేదని తెలుస్తున్నది

ఇతర రహస్య ఎంక్వైరీల మాదిరిగా కాక, ఈ నివేదికను "అతి రహస్య" పత్రంగా దాచిపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది

తమ ఈ నిర్ణయం న్యాయమూర్తి శ్రీ మాదవరెడ్డికి కూడా ప్రభుత్వం తెలియజేసినదని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి

నూతన పరీక్షల విధానానికి సూత్రాలు

అధ్యయన బృందం సిఫార్సులు

న్యూఢిల్లీ, ఆగస్టు 20— నూతన పరీక్షల విధానానికి ప్రాతిపదికగా ముఖ్యమైన సూత్రాలను విద్య సాంఘిక సంక్షేమ శాఖచే నియమింపబడిన అధ్యయన బృందం నేడు సూచించింది.

ఈ నివేదికను కేంద్ర విద్యా మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు లోక సభలో లిఖితపూర్వక సమాధానంలో పెట్టిందారు

ఈ బృందం తమ నివేదికలో వివిధ యూనివర్సిటీలలో పరీక్షల పద్ధతులను మెరుగుపరుచడానికి ఎలిమెంటరీ నేషనల్ స్థాయి పరీక్షల సంస్కరణకు కూడా ముఖ్యమైన సిఫార్సులు చేసింది

"పరీక్షల సంస్కరణ కార్యక్రమ ఎజెండా "అన్ని విద్యేతర రాష్ట్రప్రభుత్వాలకు అందజేసినట్లు శ్రీ హసన్ చెప్పారు.

బొగ్గు గనుల జాతీయకరణ సవరణ బిల్లు

పంటకు ఉపయోగించే బొగ్గు ఇతర రకాల బొగ్గు గనుల జాతీయకరణ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

గనుల మాజీ యజమానులకు మొత్తంలో ఉద్యోగుల జీతాలు తగ్గింపు

అధికారులను పేమెంట్స్ కమిషనర్‌కు అప్పగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఆహార పోరాటాలు

దేశంలో వివిధ ప్రాంతాలలో 'ఆహార పోరాటం' సందర్భంగా జరిగిన కొట్లాటలపై ఒక ప్రకటన చేయాలని శమ్యూయిస్టు సభ్యులు శ్రీ బెల్జీ నేడు లోకసభలో కోరారు ఈ అల్లర్లు సందర్భంగా ప్రజలను కొట్టారని అయన అన్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను 1973 నవంబర్ 14 నుంచి మరి అరు నెలపాటు పొడిగించారు. ఈ మేరకు ఒక తీర్మానాన్ని లోకసభ నేడు ఆమోదించింది. ఇట్టి తీర్మానాన్ని రాజ్యసభ అదివరకే ఆమోదించి వున్న..

హైకోర్టుచే ప్రైవేటు బస్ ఆపరేటర్ల రిట్‌లు కొట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి జారీచేసిన నోటీసులను సవాలుచేస్తూ రాయలసీమకు చెందిన ప్రైవేటు బస్ ఆపరేటర్లు కొందరు దాఖలు చేసిన రిట్ పిటిషన్లను హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే జస్టిస్ తోట లక్ష్మయ్యలతో గల డివిజన్ బెంచి కొట్టివేసింది.

తాము నడుపుతున్న బస్సులను ఎందుకు జాతీయంచేయరాదో అర్థంతరం తెలియజేసే విధంగా తనను కలుసుకోవలసిందిగా కొన్ని తేదీలు నూచిస్తూ, హోంశాఖ కార్యదర్శి ప్రైవేటు బస్ ఆపరేటర్లకు నోటీసులు జారీచేశారు.

డివిజన్ బెంచి పిటిషన్లను కొట్టివేస్తూ, ప్రభుత్వ ముసాయిదా పథకాలు రోడ్ ట్రాన్స్‌పోర్టు చట్టం, మోటారు వాహనాల చట్టంలోని అంశాలకు విరుద్ధం కావని, పిటిషనర్లు ఆరోపించిన విధంగా నోటీసులేవి వ్యాఖ్యానించింది గవర్నరు ద్వారా సంక్రమించిన అధికారం ప్రకారం హోంశాఖ కార్యదర్శికి, అర్థంతరాలను గురించి వివరణ జారీచేసే అధికారం వుందనికూడ జడ్జీలు పేర్కొన్నారు.

రాయలసీమలో పెక్కు బస్ రూట్లను స్వాధీనంచేసుకోవాలని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఆలోచించిన విషయం పాతికరోజు ఎదితిమే దీనికి సంబంధించిన పత్రికాలను ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు.

పిటిషనరు తమ అర్థంతరాలను ప్రభుత్వానికి దాఖలు చేశారు. దానిపై ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శిని కలుసుకోవలసిందిగా పిటిషనర్లకు సూచించింది. కాని, అర్థంతరాలను గురించి వివరణకై హోంశాఖ కార్యదర్శికంటే అధికారిని ఏవరాలు చేస్తూ కొందరు అపరేటర్లు రిట్‌లు వేశారు.

మోటారు వాహనాల చట్టంకింద గవర్నరు అధికారాలను తన సహాయకులకు గాని, హోం కార్యదర్శికిగాని అప్పగించవచ్చని పేర్కొంటూ హైకోర్టు జడ్జీ ఒకరు ఈ పిటిషన్లను స్వీకరించారు.

వర్యవహారంగా గవర్నరు చట్టప్రకారం అర్థంతరాలను వివరణలడిగిన హోం శాఖ కార్యదర్శిని ఆదేశించారు. హోం కార్యదర్శి రిట్‌లు వేసిన ఆపరేటర్లకు నోటీసులు జారీ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా పిజిలెన్సు దాడులు

కడచిన నాలుగురోజులలో

పెక్కు ఆహారధాన్యాల జప్తు

హైదరాబాద్, ఆగస్టు 20— పిజిలెన్స్ విభాగం కడచిన నాలుగు రోజులలో రాష్ట్రవ్యాప్తంగా దాడులుజరిపి ఆహార ధాన్యాలు కలుపులను స్వాధీనంచేసుకుంది ఈ సందర్భంగా ఎనిమిది మంది అరెస్టయ్యారు. ఈ విషయం పిఆర్ భాగం విడుదలచేసిన ప్రకటనద్వారా తెలిసింది.

తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం తాలూకా మురారి గ్రామంలో మొన్న ఒక రైస్‌మిల్లునుంచి రెండువేల క్వింటాళ్ళ ధాన్యం, 550 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 1.75 లక్షలు.

అదేరోజు అదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు ప్రయాణీకులనుంచి మహారాష్ట్రకు అక్రమంగా రవాణా అవుతున్న పదిహేనువేల ఆహారధాన్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఈనెల 17న హైదరాబాద్ జిల్లా పాలూరు వద్ద రాష్ట్ర సరిహద్దులలో అక్రమ రవాణాను నిర్బంధించివుంచిన 17 లారీల బియ్యం కూడా జప్తు చేశారు. ఈ సందర్భంగా అయిదుగురిని అరెస్టు చేశారు.

రైతులకు ప్రోత్సాహకరంగా గోధుమకు కనీసపు ధర

ముఖ్యమంత్రులతో సంప్రతించినపిదప నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— రబీ రాబడి ఎంత తక్కువగా గోధుమకు కనీస ధరలను పెంచడం ప్రభుత్వం విడుగా ప్రకటిస్తుందని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

శ్రీ మహమ్మద్ షెరీఫ్ అడిగిన ప్రశ్నకు, అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ తన సమాధానం మార్కెటుకు వచ్చే ధరల చేయడానికి వ్యవసాయ దారులకు ప్రోత్సాహం కలిగించేందుకు "వాస్తవ ధరల వ్యవస్థ" ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించిందని శ్రీ షిండే చెప్పారు.

శ్రీ దత్తాపాయ్ అడిగిన అనుబంధ ప్రశ్నకు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ సమాధానం చెబుతూ రాయితీలు కడుగుతూ ఆహారధాన్యాలపై వ్యవసాయ ఉత్పత్తుల ధరల విధానం, ఒకేరకం ఇప్పుడే ప్రభుత్వానికి అందుబాటు తెలియజేశారు. చౌక గోధుమ పంట కనీస ధరలను ముఖ్యమంత్రులతో సంప్రతించి నాగుకు ముందుగానే ప్రకటించడం జరుగుతుందని కూడా అయన చెప్పారు.

శ్రీ బి పి మౌర్య అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, గోధుమ పేకరణ ధర, కొలతలకు ముందుగాని, పేకరణ సమయంలోగాని ప్రకటించడం జరుగుతుందని శ్రీ షిండే తెలియజేశారు.

ధరల వ్యవస్థలో కొంత సర్దుబాటు వుండాలని మంత్రి అంగీకరించారు

గోధుమ రంగు పిట్టయిలో వ్యవసాయ ఖర్చులను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలని, రైతులు ప్రోత్సాహకరంగా వుండే స్థాయిలో ధరలు నిర్ణయించాలని ఎక్కువ సభ్యులు సూచించారు.

ఈ సంవత్సరం గోధుమ పేకరణలో వైపల్యాన్నికూడా సభ్యులు ప్రస్తావించారు.

ఈ సంవత్సరం గోధుమ పేకరణ ధర పెంచే సమస్యలేవి శ్రీ షిండే స్పష్టంచేశారు.

అనేకఎకరాల రాజకీయ ప్రచారంతో పాటు, ఇతర కారణాలుకూడా ఈ సంవత్సరం మార్కెట్టుకు తక్కువ పరకు రావడానికి తోడ్పడినవని మంత్రి చెప్పారు.

"దాడుల ప్రతిఘటనకు దేశం సిద్ధంగా వున్నది"

పాకిస్తాన్, ఇరాన్‌ల ఆయుధ సేకరణ దృష్ట్యా

రక్షణశాఖ చర్యలపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 21— పాకిస్తాన్, ఇరాన్ పెద్ద ఎత్తున ఆయుధాలను సమకూరించుకొన్న పరిస్థితి ఏర్పడుతున్న ప్రసూచకరం ఎదిస్థితిని ఎదుర్కొనడానికి దేశాన్ని ప్రభుత్వం సర్వన్నద్ధం చేసినట్టు రక్షణ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు లోక్‌సభకు తెలియజేశారు.

దేశ రక్షణకు అవసరమైన సకల చర్యలు గైకొనినట్టు, ఎటువంటి దురాక్రమణనైనా ఎదుర్కొనడానికి మన సంసిద్ధతను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నదని అన్నారు

రక్షణ శాఖ పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల సంఘం సమావేశంలో అయన అలా హామీ ఇచ్చారు.

పాకిస్తాన్, ఇరాన్ దేశాలు అధునాతనమైన యుద్ధ సామగ్రిని సేకరించడంవల్ల సభ్యులు 'తీవ్రమైన ఆందోళన' వ్యక్తం చేశారు.

ఎటి దురాక్రమణనైనా ఎదుర్కొనడానికి ఇండియా సామర్థ్యాన్ని పెంపొందించవలసిన అవసరతను ఉద్ఘాటిస్తూ శ్రీ జగజీవన్‌రామ్ ఇలా అన్నారు:

"ఇండియా ఇరాన్‌ల మధ్య ఎత్తులు గాని, అభిప్రాయ భేదాలుగానిలేవు. పైగా రెండు దేశాలమధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు పాతు పోయి వున్నాయి అంతేగాక పంట దాడులో అవక్రమణలు లేవు అర్థిక రంగంలో ఈ సంబంధాలు పెరిగే అవకాశాలుకూడా వున్నాయి.

ఇండియా - ఇరాక్‌ల సహకారం

బాగ్దాద్‌లో చర్చలు

బాగ్దాద్, ఆగస్టు 20 — ఇరాక్ ఇండియాల మధ్య పెట్రోలియం సరఫరా, ఆర్థిక సాంకేతిక సహకారం మున్నగు అంశాలపై లాంఛన పూర్వకమైన చర్చలు సోమవారం ప్రారంభమైనట్టు ఇరాకి వార్తా సంస్థ ప్రకటించింది.

ఇరాక్ ప్రతినిధి వర్గానికి ఇరాకీ పెట్రోలియం వ్యవహారాల మంత్రి డాక్టర్ హమ్మాది, భారత బృందానికి డాక్టర్ జయరామ్ నాయకత్వం వహించారు.

వనస్పతినిల్వలస్వాధీనానికి రాష్ట్రాలకు ఆదేశం

లోకసభలో మంత్రి శ్రీ షేర్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21— కంట్రోలు ధరలకు సమానంగా ఎగుమతి చేయడానికి తమ రాష్ట్రాలలో వి వనస్పతి ఉత్పత్తి దారుల నుంచి మొత్తం నిల్వలను స్వాధీనం చేయకోవలసిందిని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

వనస్పతి కంట్రోలు ధరలకు మించి అమ్ముతున్నట్టు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని అయన అంగీకరించారు. ఈ విషయంలో అమ్మతతతో వుండవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలని ఆదేశించినట్టు అయనచెప్పారు.

వేడుకలవిగానూనె కొరతవల్ల, 15 శాతం ఆవాలు వాడడానికి వనస్పతి ఉత్పత్తిదారులకు అనుమతి ఇచ్చినట్టు అయన వెల్లడించారు.

ఓమ్

AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS REGD: ELURU, W.G.Dt. (A.P.) INDIA.

అంబికా వారి ప్రకటన

మా శ్రేయోభిలాషులకు, మా ప్రొడక్టు అయిన అంబికా దర్బారీ బత్తి వాడకిపుదార్లకు మా విన్నపము ఎమనగా, మా ఉత్పత్తులకు ఉపయోగించు ముడి సరకుల ధరలు అన్ని విపరీతముగా పెరిగి పోయినందున మేము కొదిగా ధరలు పెంచవలసివచ్చినందులకు చాలా విచారిస్తున్నాము.

అవి ఈ దిగువ ఉదహరించిన రీతిలో గమనించగలరు

15 గ్రా.	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	2 పైసలు
30 గ్రా.	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	4 పైసలు
60 గ్రా.	అంబికా దర్బార్‌బత్తి ప్యాకెట్టుకు	5 పైసలు

ఇంతకుముందు ఉన్న రేట్లపై పై విధముగా 15-8-73 నుండి పెంపుదల అమలులోనికి వచ్చినది క్వాలిటీలో మేము వాడికిపుదార్లను మోసపుచ్చు ఉద్దేశ్యము లేనందువల్ల పై విధముగా రేట్లు పెంచవలసివచ్చినది. ఎప్పటికప్పటికి అంబికా దర్బారీ బత్తి క్వాలిటీలో నాణ్యత అంతకు పెదింతలు చూపిస్తూనేయుంటాము. మా అంబికా దర్బారీ బత్తి ఉపయోగించువారి అభివృద్ధిని మేము సర్వదా కాంక్షించుతాము.

ఇట్లు,
అంబికా కెమికల్ ప్రోడక్ట్సు
(రిజిష్టరు)
పవరుపేట, ఏలూరు - 1. ఫోన్ : 216.

1973 ఆగస్టు 21 మంగళవారం	1973 ఆగస్టు 22 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి: రా॥ 12.40 కృత్తిక: రా॥ 11.48 వర్జ్యం: మ॥ 12.20 నుండి 1.59 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర శ్రావణ బహుళ నవమి: రా॥ 10.27 రోహిణి: రా॥ 10.14 వర్జ్యం: ఉ॥ 2.45, రా॥ 3.28

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

"విలంబన తగదు"

మన దేశంలో ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసినప్పుడు వుండే ఉత్సాహం వాటి నిర్మాణంలో కనబడదు. నాలుగు ప్రణాళికల తర్వాత కూడా ఆశించినమేరకు, పెట్టుబడులకు తగినంతగా దేశం పురోభివృద్ధి చెందక పోవడానికి ఇదే కారణం.

మొన్న గిద్దలూరులో ఒక ఆస్పత్రి శంకుస్థాపన సందర్భంలో స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి తాను ఎన్నో శంకుస్థాపనలు చేశానని, వాటిలో కొన్ని రాళ్ళుగానే మిగిలిపోయినవని పేర్కొన్నారు. బహుశా ఇదే అనుభవం ఎందరో మంత్రులకు, మాజీ మంత్రులకు, ఇతర ప్రముఖులకు కలిగివుండవచ్చు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఈ దుర్దశ పట్టలేదనుకోండి. అది చాలవరకు పూర్తి అయినట్టే. కాని, అది ఈ దశకు రావడానికి దాదాపు ఇరవై యేళ్ళు పట్టింది. ఇంకా కొంత పని మిగిలివున్నది. ఈలోగా దానికి మొదట అంచనా వేసిన దానికంటె ఎంతో అధికవ్యయమైంది. ఇక పూర్తిఅయ్యేసరికి మరెంత అదనపు వ్యయం కాగలదో చెప్పలేము.

అయితే, మొన్న గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ ఈ ప్రాజెక్టు మరి మూడు నాలుగేళ్ళలోనే పూర్తి కాగలదని ఆశాభావం వెల్లడించారు. ఇందుకోసం అయిదవ ప్రణాళికలో 80 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇది హర్షదాయకమే. కాని, కేటాయింపులు జరగడం వేరు, కేటాయించిన నిధులను సక్రమంగా, సకాలంలో మంజూరు చేయడం వేరు. ధనాభావం పేరుతో నిధులను ఎప్పటికప్పుడు మంజూరు చేయకపోవడం వల్లనే, నాగార్జునసాగర్ ప్రాజెక్టును పోలిన పెక్కింటి విషయంలో ఎంతో విలంబన జరుగుతున్నది.

ఇట్టి కాలహరణంవల్ల, ప్రాజెక్టులు సకాలంలో పూర్తిఅయి వాటి ఫలితాలు ప్రజలకు అందుబాటులోనికి రాకపోవడం ముఖ్య నష్టం కాగా, ధరల పెరుగుదలవల్ల మొదట వేసిన అంచనాలు తారుమారై, మొత్తం ప్రాజెక్టు వ్యయం రెండు రెట్లు, మూడు రెట్లు పెరిగిపోవడం వేరొక అనర్థంగా పరిణమిస్తున్నది. వ్యయం పెరిగినకొద్దీ, ధనాభావంవల్ల ప్రాజెక్టులు మరింత ఆలస్యం కావడంతో, ఒక విషవలయంలో చిక్కుకొనడం జరుగుతున్నది. కనీసం నాగార్జునసాగర్‌వంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టుల విషయంలోనైనా, అపార ప్రయోజనాలను సమకూర్చగల ప్రాజెక్టుల విషయంలోనైనా ఈ విషవలయాన్ని ఛేదించడానికి గట్టి ప్రయత్నాలు జరగాలి.

నాగార్జునసాగర్ వలెనే మందకొడిగా నడుస్తున్నట్టివి —శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు వంటివి— మరికొన్ని రాష్ట్రంలో వున్నాయి. వీటికి తగిన నిధులు కేటాయింపు కావడంలో, మంజూరు కావడంలో శ్రీ సరీన్ శ్రద్ధాసక్తులు వహించగలరని ఆశిస్తున్నాము. అన్ని విధాలుగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్ పురోభివృద్ధి దృష్ట్యా వీటి నిర్మాణం విషయంలో మరి విలంబన తగదు.

పెట్రోలియం సరకుల ధర హెచ్చింపు

ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— పెట్రోలియం శుద్ధి కర్మాగారాలు దిగుమతి చేసుకొనే క్రూడ్ ఆయిల్ ధర పెరిగిపోగా, ఆ భారము తటస్థం చేయడానికిగాను పెట్రోలు, డీజిల్, కిరోసిన్ నూనెలు, గ్రీజు, ఫ్యాక్ చేయబడిన బిటుమిన్ ధరలను పెంచాలని ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రభుత్వ ప్రకటనవల్ల తెలుస్తున్నది.

పెట్రోలియం సరకుల ధరలు ఎప్పటినుంచి అమలులోకి రాగలవో వారం రోజులలో ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

పెట్రోలు చిల్లరగా కిలోకు పది పైసలవంతున పెరుగుతుందని పెట్రోలియం, రసాయన పదార్థాల మంత్రిత్వశాఖ ప్రకటించింది.

స్వయం ఉపాధి కల్పనకు పారిశ్రామిక వాటిక

ఒంగోలు వద్ద శ్రీ సరీన్‌చే శంకుస్థాపన

ఒంగోలు, ఆగస్టు 20 — తమ పథకాలతో బొత్సాహక పారిశ్రామికవేత్తలు ముందుకురావాలే. పారిశ్రామికవాడ నిర్మాణం పూర్తిచేయడానికి అవసరమైన బుణాలు మంజూరుచేయడం జరుగుతుందని గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. సి. సరీన్ నేడు హామీ ఇచ్చారు.

నేటి ఉదయం ఇక్కడ స్వయం ఉపాధి కల్పన పారిశ్రామికవాడకు శంకుస్థాపన చేస్తూ శ్రీ సరీన్ ఈ హామీ ఇచ్చారు.

వాడలోని 36 ప్లాటులలోను పనులుగింటిలో పని ఇప్పటికే ప్రారంభమైంది.

పరిశ్రమల శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ఒంగోలు కలెక్టర్ శ్రీ టి. ఆర్. ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో వున్నారు.

అంతకుముందు శ్రీ సరీన్ పట్టణంలో స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద అల్యూమినియం రీసైక్లింగ్ యూనిట్‌కు ప్రారంభోత్సవం చేశారు.

గతరాత్రి 527 మంది బొత్సాహక పారిశ్రామికవేత్తలకు శ్రీ సరీన్ అనుమతి పత్రాలను పంచిపెట్టారు.

ఈ పథకానికి 65.65 లక్షల రూపాయలు వ్యయం అవుతుంది. 7300 మందికి ఉపాధి కలుగుతుంది.

రాష్ట్రంలో స్వయం ఉపాధికల్పన పథకాల క్రింద ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఇంతవరకు వ్యయం చేసినట్టు శ్రీ సరీన్ చెప్పారు. ఈ పథకానికు మరి ఆరుకోట్లు రూపాయలు వ్యయంచేయ వలసివచ్చినట్టు ఆయన చెప్పారు.

ఒంగోలు రిక్షా డ్రైవర్ల కోఆపరేటివ్ సొసైటీకి చెందిన అయిదుగురికి సైకిల్ రిక్షాలను శ్రీ సరీన్ పంచిపెట్టారు.

ఇంటర్మీడియెట్ విద్యార్థులకు గ్రేస్ మార్కులు

అదనంగా వేయిమంది ఉత్తీర్ణులయే అవకాశం

"ఆంధ్రజ్యోతి" వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 20— మే నెలలో జరిగిన ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఒక్కొక్కటికి ఎనిమిది గ్రేస్ మార్కులు కలపాలని ఇంటర్మీడియెట్ పరీక్షల బోర్డు నిర్ణయించింది.

ఈ నిర్ణయంవల్ల లోగడ తప్పిన విద్యార్థులలో వేయిమంది కృతార్థులు కాగలరని ప్రభుత్వ వర్గాలవారు ఒకరు చెప్పారు.

కొన్ని ప్రశ్నాపత్రాలు కఠినంగా వున్నాయని, సిలబస్‌లో లేని పోస్టల్స్ మంచి ప్రశ్నలు ఇచ్చారని పేర్కొంటూ, గ్రేస్ మార్కులు కలపాలని తప్పిన విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు

నేటి సాయంత్రం విద్యార్థి ప్రతినిధులకు, ప్రభుత్వాధికారులకు మధ్య జరిగిన సమావేశం తదుపరి ఈ నిర్ణయం గురించి తెలిపింది.

(1 వ పేజీ తరువాయి)

కాను మనఃపూర్వకంగా ఆకాంక్షిస్తున్నట్టు శ్రీ అజీజ్ అహమ్మద్‌తో కూడా తాను ఈ విషయాన్నే చెప్పినట్టు శ్రీ ధార్ ప్రకటించారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత మంత్రి శ్రీ ధార్‌తో సమావేశం జరిపిన తర్వాత వెళ్ళబోయే ముందు కాబూల్‌లో విలేకరులతో మాట్లాడుతూ తమ సంతోషం మరల ఆయనను కలుసుకొని, కొంతసేపు మాట్లాడడానికి ప్రయత్నించగలనని చెప్పినట్టు తెలియవచ్చింది.

శ్రీ ధార్, శ్రీ అజీజ్ అహమ్మద్‌ల మధ్య జరిగిన సమావేశానికి పాకిస్తాన్ విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఆగాషాహి ఇండియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలో సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. దేవ్ కూడా హాజరైనారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణ సింగ్‌తో జరిపిన సమావేశం 75 నిముషాలపేపు కొనసాగింది.

తాను శ్రీ స్వర్ణసింగ్‌తో జరిపిన సమావేశం "చాలా సంతృప్తికరమైనదని" శ్రీ అహమ్మద్ అభివర్ణించారు.

శ్రీ అజీజ్ అహమ్మద్ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో కూడా సమావేశాన్ని జరపడానికి తన సంసిద్ధతను ప్రకటించారు. అయితే, ఈ సమావేశానికి ఇంకా తేదీ, కాలం నిర్ణయంకాలేదు.

యుద్ధ ఖైదీల సమస్య: పాక్ దృఢవైఖరి

యుద్ధఖైదీల సమస్యపట్ల పాకిస్తాన్ నేడు దృఢవైఖరి అవలంబిస్తున్నది. అయితే దాని వైఖరిలో కొత్త ఏమీలేదు. లోగడ కూడా ఇలాంటి సమస్య ఉత్పన్నమైనప్పుడు పాకిస్తాన్ ఇప్పటి మాదిరిగానే అనాడు కూడా గట్టిపట్టుదల చూపింది.

ఈ సంఘటన 1948 ఆరంభంలో జరిగింది. ఇండియా, పాకిస్తాన్‌లలో పట్టుబడిన యుద్ధ ఖైదీల మార్పిడి సమస్య ఇంటర్ డొమీనియన్ సభలో చర్చకు వచ్చినప్పుడు పాకిస్తాన్ మొండి వైఖరి ప్రదర్శించింది.

ఇండియాలో ఇంకా బ్రిటీషు రాచరిక చిహ్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 20— అడువిక శాస్త్రాల అధ్యయన సంస్థకు స్థానం కల్పించిన నిమ్లాలోని రాష్ట్రపతి నివాసగృహం ప్రధాన ద్వారంపై రాతిలో చెక్కబడిన బ్రిటిషు రాచరికపు చిహ్నం ఇంకా వున్నదని నేడు లోకసభలో విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ అంగీకరించారు.

"కుట్ర కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు"

డిఫెన్స్ కమిటీ కార్యదర్శుల విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 21— కుట్ర కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల డిఫెన్స్ కమిటీల కార్యదర్శులు శ్రీ పి. వెంకటేశ్వర్లు, శ్రీ ఆర్. సుబ్బారావు రాష్ట్రపతిని కోరారు.

పెండింగ్‌లో వున్న సెషన్స్ (సత్వర విచారణ) కేసుల విచారణకుకూడా మరొక కోర్టు నెలకొల్పాలని వారు సూచించారు

శ్రీకాకుళం జిల్లాకు చెందిన వంజలాది గిరిజనులు విచారణలో వున్న కుట్రకేసులో 1969-10 మంది జైలులో వుంటున్నారని వీరు ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు

ప్రాసిక్యూషన్ ఆరోపణలపై మాత్రమే దీర్ఘకాలం జైళ్ళలో వుంచడం అన్యాయమని వీరు పేర్కొన్నారు.

పార్వతీపురం కుట్రకేసు సెషన్స్ కోర్టు విచారణ సెప్టెంబర్‌లో ప్రారంభమయి సంవత్సరంవరకు వుండవచ్చునని, అందువల్ల మిగిలిన సెషన్స్, నక్సలైట్స్ కేసుల విచారణ అంతవరకు వాయిదా వేయాలని అయన సూచించారు.

"ఢిల్లీ చర్చలు నిర్దిష్టమైన ప్రగతి సాధించగలవు"

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 19— 1971 యుద్ధం వల్ల ఉపఖండంలో ఉత్పన్నమైన మానవతా సమస్యలను పరిష్కరించి, చుట్టుపెండుకై ప్రస్తుతం ఢిల్లీ, ఇండియా-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న అధికారుల చర్చలు "నిర్దిష్టమైన ప్రగతి సాధించగలవన్న ఆశాభావం పాకిస్తాన్ ప్రధాని భుట్టో నేడు వెలిబుచ్చారు.

పరిధి దాటిన ప్రాంతాలలో పర్యటన సందర్భంగా ఆయన పీయాలీకోట వద్ద విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానించారు.

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ప్రారంభించిన దుకు ప్రతిపక్షం తీవ్ర కృషి సాగిస్తున్నదని, కాని, ప్రభుత్వం కూడా పరిస్థితిని ఎదుర్కొనేందుకు సిద్ధంగానే వున్నదని ఆయన అన్నారు

"బియ్యం కోటా పెంచాలి"

విశాఖ వినియోగదారుల సంఘం విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 19— రేషన్ దుకాణాలద్వారా, సూపర్‌బజార్‌ద్వారా, బియ్యం కొనుగోలుకు ఎక్కువ సప్లయి చేయకపోతే ధరలు తగ్గవని జిల్లా అధికారులకు విశాఖ వినియోగదారుల సంఘం విన్నవించింది

గత ఆదివారంనాడు ఏర్పడిన ఈ సంఘం ప్రస్తుతం సప్లయి చేస్తున్న బియ్యం కోటాలు, పప్పులు ఏ మాత్రం దాటవు. ధరలపై దాని ప్రభావం ఏమీ ఉండదని అభిప్రాయపడింది.

ఈ ప్రాంతాలలోని చౌక డిపోలు ఎలా నడిపేస్తున్నదీ పరిశీలించి, వారం రోజులలో వివరాలు సమర్పించాలని సభ్యులు కోరింది.

సంఘ సభ్యులు జిల్లా కలెక్టరుతో జరిపిన చర్చలలో, జిల్లాకు 30 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకోడానికి టెండర్లు వ్యాపారులకు ఆర్డరు జారీచేసినట్టు ఆయన సబ్‌కలెక్టర్ తెలిపారు.

జిల్లాకు 40 టన్నుల కోటాయిం చారు.

ధరల కంటోలు వున్న వస్తువుల సరఫరాలో జిల్లా అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టరు సంఘ సభ్యులకు వివరించినట్టు తెలుస్తున్నది.

సంఘ కార్యాలయాన్ని సూపర్‌బజార్ వద్ద ఏర్పాటుచేశారు. వివిధ వర్గాలనుంచి ఫిర్యాదులు స్వీకరిస్తారు.

సంఘదారు ఎర్రమనె ఎర్రయ్య అధ్యక్షతన వహించిన సమావేశానికి దక్షిణభారత సంఘదారులు మల్లా యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. మహాలింగం విజ్ఞప్తి చేశారు.

"చందన్ జవాబు"



జిల్లా నగరాల వార్తలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమ పరివారంతో ఈ నెల 25న ఇక్కడికి వస్తారు. ఇక్కడ అయిదు వారాలపాటు విశ్రాంతి తీసుకుంటారు.

ఆర్. టి. సి. ప్రయాణీకులపై సంచారకోర్టుల కేసులు

ఇంటనగరాలలో సంచార న్యాయస్థానాలు వివిధ నేరాలక్రింద 1,723 మంది బస్ ప్రయాణీకులను విచారించి కేసులు నమోదు చేసి ఫుట్‌బోర్డుపై నిలుచోవడం, బస్సు కదులుతుండగా ఎక్కడం, దిగడం, టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడంవంటి నేరాలను ఈ కోర్టులు పరిశీలించాయి.

దొంగతనం

బేగంపేట ప్రాంతంలోని మెకడస్ట్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి కుసుమ్‌రాణి ఇంట గతరాత్రి దొంగలుపడి అయిదువేల రూపాయల విలువైన నగలు, పాతికవేల రూపాయల నగదు ఎత్తుకు పోయారు.

దర్యాప్తును పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రామలు చేపట్టారు. ఇంతవరకు అరెస్టులు జరుగలేదు.

శ్రీ జగన్నాథాచార్యులు

మణిపూర్, త్రిపురలో మాజీ అడిషనల్ కమిషనర్ శ్రీ సి. జగన్నాథాచార్యులు మానవుడు, జాతులు కాస్త్రీకి సంబంధించి చికాగోలో జరుగనున్న తొమ్మిదవ అంతర్జాతీయ సదస్సులో పాల్గొనే కమిత్తం నేడు బయలుదేరి వెళ్ళారు.

జాతీయ రక్షణ దినం

ధరల పెరుగుదల, ఆహార ఎదార్థాల కొరతకు నిరసనగా ఆదార్య కృపాలనీ నాయకత్వాన ప్రతిపక్ష పార్టీల నేతలు నందుకుని ఈ నెల 6వ తేదీన 'జాతీయ రక్షణ దినం' నిర్వహించాలని తెలంగాణా విద్యార్థి సంఘర్ష్ సమితి నిశ్చయించింది.

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్

ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ల సంఘం అధ్యక్షుడుగా శ్రీ కె. రామకృష్ణ, కార్యదర్శిగా శ్రీ హనుమంతరావు ఎన్నికయ్యారు

సాలార్‌జంగ్ మ్యూజియం ఉద్యోగుల సమ్మె

11 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోర్కెలను పరిశీలించేందుకు సాలార్‌జంగ్ మ్యూజియం ట్రస్టు అధ్యక్షవర్గ సమావేశం ఎల్లుండి ఇక్కడ జరుగుతుంది. ఈ సమ్మెవల్ల మ్యూజియం పనివేళలు సక్రమంగా నిర్వహించడంలేదు

250 మంది ఉద్యోగులతో పాటు అదికాకుండా కూడా నేటి మధ్యాహ్నం వరకు మ్యూజియం మూసివేశారు.

సవ్య సాహితి

సవ్య సాహితి సమితి ఆధ్వర్యంలో ఇటీవల వై. ఎం. సి. ఎ హాలులో శ్రీ కొమ్మూరి వేణుగోపాలరావు రచించిన హౌస్ అరెస్ట్ నవల ఆవిష్కరించారు.

ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి శ్రీ మీనారాయణరావు నవకు అధ్యక్షత వహించారు.

కోయంబత్తూరులో మిగిలిపోయిన నరసారావుపేట కమిత్తం కిరణాలు నేడు నుంచి నీటిని సప్లయి చేయడానికి సంకల్పించిన అంశాలపై శేఖర్, కమిళనాథ్ ప్రభుత్వాల మధ్య ఒప్పందం జరిగినట్టు తిరువేంద్రం వార్త.

రైల్వే ఉద్యోగులకు బోనస్ సమస్య

రాజ్యసభలో శ్రీ మిశ్రా వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20— రైల్వే ఉద్యోగులకు బోనసు చెల్లించే సమస్యపై ప్రభుత్వం నిర్ణయమేమి గైకొనలేదనిరాజ్యసభలో నేడు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా స్పష్టంచేశారు.

శ్రీ కృష్ణకాంత్, తదితరులు ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రస్తుతం రైల్వే శాఖ నివేదించిన ఆర్థిక సమస్యతో సతమతమై పోతున్నదని అన్నారు.

మూడవ వేతన సంఘం సిఫారసులను యథాతథంగా అమలు పర్చినట్టయితే రైల్వే శాఖకు 46 కోట్ల రూపాయలు అదనపు అవుతుందనీ; ఈ పరిస్థితిలోనూ విద్యుత్ సరఫరా లోటు, బడ్జెట్ అంచనాతో పోల్చిచూస్తే వర్తమాన సంవత్సరంలో ప్రయాణీకులవల్ల రాబడి 22 కోట్ల రూపాయలు తగ్గిపోయిందని శ్రీ మిశ్రా వివరించారు.

"రైల్వే శాఖ దాదాపు ఇటువంటి పరిస్థితిలో వుంది. కనుక, ఈ దశలో బోనసు సమస్యపై ఏమీ చెప్పలేము" అని ఆయన స్పష్టంగా చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ పథకం

దేశంలోని 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామీణుల ఆరోగ్యానికి ప్రయోగాత్మకంగా ఒక పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నదని ఆరోగ్యశాఖ ఉప మంత్రి శ్రీ కిస్కూ లోక్ సభలో నేడు ప్రకటించారు.

ఇంజనీర్లకు మంత్రి విజ్ఞప్తి

పారిశ్రామిక ఉత్పత్తి పరిపాలకాదం వుండడానికి విద్యుత్ సరఫరా ముఖ్యం కనుక సమ్మెకు దిగవలదని విద్యుత్ ఇంజనీర్లకు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు.

బీహార్‌లో పడవ మునక

పాట్నా, ఆగస్టు 20— కడచిన శనివారంనాడు గంగానదిలో పడవ పడవ మునిగిపోగా అందులోని 50 మంది ప్రయాణీకులు జాడగాని, ఇప్పటి వరకు ఇద్దరు మృతులు తెలియలేదని ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయం నేడు తెలియజేసింది

సత్ఫలితాలు ఇవ్వని కొన్ని శంకుస్థాపనలు

గిద్దలూరు, ఆగస్టు 19— తన రాజకీయ జీవితంలో ఎన్నో పందర్భాలలో శంకుస్థాపనలు చేశానని, అయితే, అన్ని సత్ఫలితాలను ఇవ్వలేదని, కొన్ని శేషం రాళ్ళుగానే మిగిలిపోయాయని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ సభలో కి విసిరారు.

30 పడకల అసుపత్రికి ఇక్కడ శంకుస్థాపనచేసే సందర్భంగా నేడు జరిగిన ఉత్సవంలో ఆయన పాల్గొంటూ పై విధంగా అన్నారు.

శ్రీ సరీన్ ఈ అసుపత్రికి శంకుస్థాపనచేస్తూ ఈ రాయి సత్ఫలితాలను ఇవ్వాలంటే అన్నారు. పంచవర్షంలోగా అసుపత్రి నిర్మాణం పూర్తికావలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఈ అసుపత్రికి అయిదులక్షల రూపాయలు మంజూరయ్యాయి.

హైదరాబాద్‌లో సంచార గ్రంథాలయం

హైదరాబాద్, ఆగస్టు 20— హిమాయత్‌నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరి ఆవరణలో మొన్న సాయంత్రం గవర్నర్ పంజాబ్‌రావు శ్రీ సరీన్ సంచార గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

లక్ష రూపాయల వ్యయంతో ప్రారంభించిన ఈ సంచార గ్రంథాలయం దేశంలో రెండవది.

ఈ గ్రంథాలయం ఇంటి నగరాలలో ప్రతిరోజూ 40 సెంట్రలకు వెడుతుంది. అందులో పాఠ్య పుస్తకాలతో సహా 3 00 పుస్తకాలు వుంటాయి.

హైదరాబాద్ తదితర ముఖ్య నగరాలలో ఉదుటంటి లైబ్రరీలను మరికొన్ని నెలల్లోపలనే అవసరాలకు కలవని శ్రీ సరీన్ అన్నారు.

"పారిశ్రామికం ఉత్పత్తి పరిపాలకాదం వుండడానికి విద్యుత్ సరఫరా ముఖ్యం కనుక సమ్మెకు దిగవలదని విద్యుత్ ఇంజనీర్లకు ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు."

"కొత్త ఇంగ్లీషు పుస్తకాలు

పిల్లల సాహిత్యం

ఇండియాలో బాల సాహిత్య సృష్టికర్తల క్రమంగా అంతరించిపోతుగా వుండడం హర్షించదగినది. నేషనల్ బుక్ ట్రస్టు, చిల్డ్రన్స్ బుక్ ట్రస్టు, ఇండియా బుక్ హౌస్ ఎడ్యుకేషన్ ట్రస్టు మొదలైన ప్రభుత్వ సంస్థలేకాక, కొన్ని ప్రయివేటు ప్రచురణ సంస్థలుకూడా ప్రత్యేకంగా పిల్లలకు ఉద్దేశించిన ప్రచురణలను వెలువరిస్తున్నాయి నిజమే. మనకు ఇంకా గ్రిడు బోదులను లెవిస్ కెరోల్‌ను, హాన్స్ యాండర్సన్‌ను పోలిన రచయితలు లేరు. కాని, రచనవ్యాపారం ఏటేటా పెరుగుతున్నది. చిత్రాలతోనూ ముద్రణ పాఠ్యకూడా క్రమంగా అభివృద్ధి అవుతున్నాయి

ఈ పరిస్థితిలో అభివృద్ధి బాగానే వెలువడిన "ఎలో బుక్స్" ప్రచురణలో బాగా కనబడుతున్నది. వీటిలో మనోజ్‌దాస్ రచన "షేల్స్ ప్రంపెబిల్యాండ్స్" (రెండు రూపాయలు), వగుణా మంజేశ్వర్ రచన "థర్డ్ అప్ అండ్ గాడ్స్" (మూడు రూపాయలు) "ఎలో బుక్ ఆఫ్ పోయెమ్" (రెండురూపాయలు) యూనిస్ డి సూజా రచన "హిమాలయన్ చేర్స్" (రెండు రూపాయలు), అంజలిపాల్ రచన "డాలికాస్ ఇన్‌స్టాల్ స్కూల్‌స్పీర్" (మూడురూపాయలు), కృష్ణ చైతన్య రచన "ది టేల్ ఆఫ్ మాలతి అండ్ మానవ్" (మూడు రూపాయలు), దివిక్ దుబే రచించిన "బోక్ చేర్స్ ప్రమ్ ది వండాబ్" (రెండు రూపాయలు), కిమలా లక్ష్మణ్ రచించిన "రామన్ ఆఫ్ తెవలి అండ్ హిజ్ స్టోరీస్" (మూడు రూపాయలు), దొంతోడూంగాడి, ఎ. కె. లవంగియా రచించిన "ది స్టోరీ ఆఫ్ ఎ లాస్ ఆఫ్ బెడ్" (రూపాయన్నర), హరీంద్రనాథ్‌పటో పాధ్యాయ రచించిన "ఎబర్నీ అండ్ ఎగ్స్" (రెండు రూపాయలు) కె. వంపట్‌గిరిరావు రచించిన "స్వరాజ్య" (రెండు రూపాయలు) వున్నాయి.

ఈ పుస్తకాల ప్రచురణతో ఇండియా బుక్ హౌస్ ఎడ్యుకేషన్ ట్రస్టు దేశానికి విజ్ఞానం ఎంతో సేవ చేస్తున్నది. వీటిని "ఇండియా బుక్ హౌస్, 240 డి, ఎన్. రోడ్డు బొంబాయి-1 చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చు

"దౌర్జన్య పద్ధతిలో సమస్య పరిష్కారం కాదు"

అధిక ధరలకు, తిండి గింజల కర్షకులకు పాలక వర్గం పూర్తి బాధ్యత వహించవలసి వుండగా ప్రజలలో ఒక వర్గాన్ని మరొక వర్గం పైకి రెచ్చగొట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం.

ప్రజాస్వామ్య వాదులు, జాతీయవాదులు, మేధావులు ఒకే వాక్య సంఘటనగా ఎర్రపడి ఆహార సమస్య, ఆర్థిక సమస్యలపై ప్రజలను సమీకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆహార గిడ్డంగుల వద్ద సత్యాగ్రహాలను నిర్వహించాలి.

దాన్యాన్ని, పప్పులు, నూనె మొదలయిన నిత్య జీవితావసర వస్తువులను ప్రభుత్వమే నాటికి మాడుపాళ్ళ లాభాల నుంచి కొనుగోలుచేసి వర్తకులకు సరఫరా చేయాలి బియ్యం కిలో 85 పైసలకు మాత్రమే అమ్మాలి. ఇంకా పప్పులు, నూనె, జీవితావసర వస్తువులకు కనీస ధరలను నిర్ణయించి ప్రకటించాలి.

పెద్ద వ్యాపారులకు ముఖ్యంగా ఆహార ధాన్యాలను కల్తీచేసే గిడ్డంగులకు ధాన్యంకలు ఇచ్చే అప్పులను నిరవధికంగా నిలిపివేయాలి

టి. కె. బిపిన్‌చంద్రపాల్,
వ్యవసాయక అధ్యక్షుడు, ఆంధ్ర యువకసేన.
డాక్టర్ కె. కె. సత్యనారాయణ,
దక్షిణ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ సమన్వయ సంఘం కార్యదర్శి

"ఈ ఏడాది వరదలకు 238 మంది దుర్మరణం"

38 కోట్ల రూపాయల పంట నష్టమైనట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 20— దేశంలోని వివిధ ప్రాంతాలలో వరదలవల్ల ఇంతవరకు 238 మంది మరణించారు. 38 కోట్ల రూపాయల కిలువగల పంటలు నాశనమైనాయి.

ఈ విషయాన్ని నేడు లోకసభలో జరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేశారు. శ్రీ పి. గంగాదేవ్ ఇంకా నష్టాలు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన అన్నారు.

ఇంతవరకు అందిన సమాచారం ప్రకారం 6 లక్షల 0 వేల హెక్టార్ల ఎకరాలమేరతో సహా 5 లక్షల 40 వేల హెక్టార్ల భూభాగం వరదమయమై పోయినట్టు, 80 లక్షల మంది బాధలకు గురైనట్టు తెలుస్తున్నదని అన్నారు

వరదల ఆగమన వ్యవస్థను తొలగించే నవం మరింత దారుణంగా వుండేదని డాక్టర్ రావు తెలియజేశారు.

వరదల గురించి అంచనా వేయడంలోను, ముందు జాగ్రత్తలు గైకొనడంలోను రాష్ట్రాల అధికారులు విఫలమైనారన్న ఆరోపణను ఆయన ఖండించారు.

రాశిఫలం

21-8-1973 మంగళవారం

శ్రీ ప్రమాదీచ శ్రావణ బహుళ అష్టమి మంగళవారం కృత్తికా నక్షత్రం. అమృతయోగ, సర్వసిద్ధి యోగములు. మొదలయిన అన్ని ప్రధాన కృత్యములకు మంచిరోజు.

మేషం: ధైర్యంతో మీ కార్యక్రమాలను నాగించండి. కొందరు మీ దారికి అడ్డు తగిలినప్పటికి ప్రయత్నించినా, మీదు అడ్డంకులను దాటుకుగలరు. డబ్బు సమృద్ధి

వృషభం: ప్రోత్సాహకరమైన రోజు. అన్ని విషయాలు. చాలా [illegible] వృద్ధికరంగా నెరవేరుతుంది. [illegible] రాబడి బాగుంటుంది కుటుంబంలో సంతోష కార్యాలు జరుగుతాయి.

మిధునం: సహనంతో వుండడంవల్ల మీదు మీ ప్రయత్నాలను అనుకూలంగానాచరించుకొంటారు. ప్రశంసలు పొందుతారు వ్యవహారాలలో గెలుస్తారు. మంచ

ఇండోర్‌లో కర్ఫ్యూ

ఇండోర్, ఆగస్టు 19— నేటి రాత్రి 12-30 గంటల నుండి ఈ నెల 21వ తేదీ ఆదివారం గంటల వరకు పట్టణంలో తిరిగి కర్ఫ్యూ విధించారు.

దౌర్జన్యవాతావరణం గుండు నేడు నగర పోస్టాఫీసు ప్రవేశ ద్వారాన్ని పేలుడు కొట్టి. మునిసిపల్ పోస్టాఫీసును తగులబెట్టారు.

పోలీసులు, అగ్నిమాపకదళం వచ్చాలానికి వచ్చి మంటలను అదుపులోనికి తెచ్చాయి

ఈ సంఘటనల అనంతరం కర్ఫ్యూ విధించారు.

ప్రకటన

ఈ జిల్లా 1973-74 (1383 ఫస్లీ) అబ్కారీ శిలు మరియు సారాయి దుకాణములు హక్కులకు తేదీ 8-9-73 మధ్య 13-9-73 వరకు లోనోహోల్ విజయవాడలో జరుగగలవు. హక్కులకు సాల్గొనదలచిన వర్తకులు మెహతియమ్ అబ్కారీ కార్యాలయము నుండి తమకు రావలసిన వివరములు తెలిసికొనవచ్చును.

ఇట్లు,
మెహతియమ్ అబ్కారీ
జిల్లా విజయవాడ.

నోటీసు

మా కార్యాలయము మరియు శ్రేయోభిలాషులకు ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా వరంగల్లు కిరాణా దుకాణం ఎక్కడ ఉన్నదో ఆ ప్రదేశం ఎక్కడ ఉన్నదో ఆ ప్రదేశం ఎక్కడ ఉన్నదో ఆ ప్రదేశ

డా॥ రాయ్
సర్వరోగముల నివారణ
నిపుణులు

ఆనందము లేనిదే జీవితము లేదు

నవనంచములో ఎంతోమంది స్త్రీలు-పురుషులు దరిద్రము, సౌందర్యము ఉండికూడ బలహీనత ఉండడమువల్ల జీవితముయొక్క ముఖ్యమైన సుఖమును పొందలేక పోతున్నారు. మా యొక్క 23 సంవత్సరాల అనుభవంతో తయారుచేసిన మందులవలన జీవితంయొక్క సంపూర్ణసుఖమును పొందండి. వరముల బలహీనత విద్యుచ్ఛక్తి యంత్రములచే బాగుచేయబడును.

సంప్రదించువేళలు : ఉ॥ 8.00 నుండి 1.00॥ సా॥ 4.00 నుండి 9.30

రాయ్ మెడికల్ హాల్ అలంకారిటాకీస్ ఎదుట, విజయవాడ-3, ఫోన్ 74658 (ఆదివారంరోజు కూడ తెరచి వుంటుంది)

చిట్ టెండరు నోటీసు

నెం. 5855/-5/73.

ఈ దిగువ పునఃపరిశీలనలేని మార్గములలో పాలసీకరణ కేంద్రముల నుండి పాలసు రిజాలా చేయుటకు నిలు చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

క్ర. నెం.	మార్గము	రాను. పోను దూరము ఒక ట్రిప్పుకు మీటరు కి. మీటరు	ట్రిప్పులు
1.	దొడిపట్ల-భీమవరం	122 కి.మీ.	2
2.	తేళ్ళపూడి-కొండపర్వ-హనుమాన్ జంక్షన్	106 కి.మీ.	2
3.	ముదునూరు-మూలకొండ-గుడ్లవల్లేరు	99 కి.మీ.	2
4.	మంగళపురం-పామర్రు	99 కి.మీ.	2
5.	కైకలూరు-గుడ్లవల్లేరు	123 కి.మీ.	2
6.	ఆగిరిపల్లి-విజయవాడ	112 కి.మీ.	2
7.	అమరావతి-విజయవాడ	169 కి.మీ.	2
8.	కొల్లిపర-అంగలకుదురు	160 కి.మీ.	2

షరా: దరావతు సొమ్ము కట్టని టెండరులు అంగీకరించబడవు. మరియు దానిని గురించిన వివరములు చేరవలసిన చిరునామా:

టెండరు ఫారములు, షెడ్యూలు, జనరల్ మేనేజరు, సంయుక్త పాలన వారి వారి కార్యాలయము, విజయవాడ వారి ఆఫీసులో రూ. 5-15 అణాల అయిదు రూపాయల ఎడ్వాన్సు పైసలు మాత్రము చెల్లించి పొందవలయును. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. మరియు దానికొరకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు ఫారముతోపాటు 1. రూ. 1,000/-అణాల వెయ్యి రూపాయల మాత్రము ప్రభుత్వ ఖజానాలో రెవిన్యూ డివిజన్లు క్రింద జమచేసిన ఖజానా 2. పాల్సెవ్వీ సర్టిఫికెట్, 3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లను జతపరచవలెను.

టెండరును ఎట్టి కారణములు తెలుపకయే రద్దు చేయుటకుగాని, అమ్ము గడువును, అందుకొను గడువును తెలియుటకు పిమ్మట గడువులను గాని, మరల పేడుపరచి ప్రకటించకయే పొడిగించుటకు జనరల్ మేనేజరు సర్వి హక్కులు కలిగియున్నారు.

1 టెండరు ఫారములు అమ్ముగడువు తేదీ 27-8-73 సా. 4-00 గం. వరకు
2 నీలువేసిన టెండరు అందుకొనుగడువు తేదీ 28-8-73 సా 3.30 గం. వరకు
3 టెండరు తెరచుటకు గడువు తేదీ 28-8-73 సా 4.00 గం. వరకు

కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు.
పాలపాడి కర్మాగారము, విజయవాడ-9.

ఆంధ్రప్రదేశ్ ఫైరు సర్వీసు డిపార్టుమెంటు వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ఫైరు సర్వీసు డిపార్టుమెంటుకు చెందిన ఈ దిగువ పనికిరాని వస్తువులను వేలంలో రీజనల్ ఫైరు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, హైదరాబాదు వారిచే, ఫైరు సర్వీసు సెంట్రల్ వర్క్‌షాపు, సంతోష్‌నగర్, హైదరాబాదు-500016 లో 3-9-1973 తేదీ ఉదయం 11.00 గంటలకు విక్రయించబడును.

1. వైర్‌లెస్ కంట్రోలు కారు A P X 3091 } వర్కింగు కండిషనులో వున్నది
ఎవరి లెట్ 1946 మోడల్
2. ఫైరింజను ఎంపు ట్రక్కు 1941 మోడల్ APV 317
3. ఫైరు టెండరు, హార్స్ 1957 మోడల్ APP 2724

ఈ ఎడు వర్క్‌షాపు-ఇన్-చార్జి వారి అనుమతితో, సెంట్రల్ వర్క్‌షాపు సంతోష్‌నగర్, హైదరాబాదు 500016 నందు పని దినములన్నింటిలో ఉ॥ 11.00 గంటలు మొదలు 15.00 గంటల వరకు తనిఖీకి లభించును.

పాట దారులచే గమని వలసిన వేలము షరతులు

1. పనికిరాదని (తీసివేయబడిన) ఐదు సెంట్రల్ వర్క్‌షాపు ఫైరు సర్వీసు, సంతోష్‌నగర్, హైదరాబాదు-500016 నందు వుంచబడివున్నవి.
2. వేలముపాట ఫైరు సర్వీసు, సెంట్రల్ వర్క్‌షాపు, సంతోష్‌నగర్, హైదరాబాదు 500016 నందు పని దినములన్నింటిలో ఉ॥ 11.00 గంటలకు మొదలు 15.00 గంటల వరకు జరుగును.
3. వేలములో పాల్గొన దలచిన వారు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము క్రింద రు. 500/-లు (అయిదువందల రూపాయలు మాత్రం) రీజనల్ ఫైరు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, హైదరాబాదువారి వద్ద వేలము తేదీకు చెల్లించి రసీదును పొందవలెను. ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్మును చెల్లించినవారు మాత్రమే ఈ వేలము పాటయందు పాల్గొనుటకు అర్హులు.
4. హెచ్చు పాటదారు వెంటనే అత్యటి కక్కడనే పాట మొత్తములో 25% మొత్తము డిపాజిట్ చేయవలెను
5. వేలము పూర్తిఅయిన వెంటనే పాట మొత్తములో పైన చెప్పబడిన 25% చెల్లించని పాటదారు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము తుంచుకొనుటయేగాక, ఈ అందు మరల పాటకు పెట్టబడి, వాటదారు చెల్లించక పోవుటవలన ప్రభుత్వమునకు కలుగు నష్టమును వారు వార్షిక భర్తీ చేయవలసిన బాధ్యత వహించవలయును.
6. వేలముపాట మొత్తముండి చెల్లించబడిన ఎర్నెస్టు సొమ్ము మినహాయించి, విలంబన (ఎకౌంటు ఎస్టాబ్లిషుమెంటు అయిన వన్ను అమ్మకపు పన్ను చెల్లించి రసీదు పొందిన పాటదారు తనకు పాట జరియము చేయబడినట్లు తెలియజేయబడిన ఒక వారములోగా చెల్లించవలెను అట్లు చేయనిచో అందు చెల్లించిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము తుంచుకు చేసికొనబడి మరల వేలము వేయబడును. ఇట్లు మరల వేలం వేయబడిన ప్రభుత్వమునకు వచ్చిన నష్టము అతనినుండి రాబట్టుకొనబడును వేలము తగిన అధికారియొక్క అమోదమునకు లోబడి ఉండవలయును. కాబట్టి వేలము తగిన అధికారిచే అమోదింపబడిన తదుపరితనే వేలము వేయబడిన అందు వేలముదారునకు స్వాధీనం చేయబడును.
7. పాటలో పాల్గొనిన ఇతర వాటదారులు నుండి తీసికొనబడిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము వేలముపాట పూర్తిఅయిన వెంటనే (హెచ్చు పాటదారుని సొమ్ముతప్ప) వారివద్ద రసీదు పుచ్చుకొని, తిప్పి ఇవ్వబడును
8. పై షరతులన్నియు మార్పు చేయబడుటకు లోబడియున్నవి. వేలముపాట ప్రారంభించుటకు ముందుగా, అనవసరమైనచో, ప్రభుత్వముయొక్క అధిక అనుకూలత కొరకై మరికొన్ని షరతులు అదనంగా కలుపబడవచ్చును.
9. వేలముపాట తేదీనుండి హెచ్చు పాటదారునకు అందు స్వాధీనం చేయబడు తేదీ వరకుగల మధ్యకాలములో అందు కలిగిన నష్టములకు యేదైనా నష్టమొస్తే లేక చెడిపోవుగాని జరిగినయెడల అందుకు ఈ డిపార్టుమెంటు యేమాత్రము బాధ్యత వహించదు.

(టి. హెచ్. రంగారావు)
సబ్ డివిజనల్ ఆఫీసరు, ఫైరు సర్వీసెస్, ఎ. పి.
హైదరాబాదు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10, Editor Narla Venkateswara Rao

నాగార్జునసాగర్ వద్ద అణువిద్యుత్ కేంద్రం

నిపుణులు సూచించినట్లు శ్రీ కె.ఎల్. రావు వెల్లడి

తిరుపతి, ఆగస్టు 20 — విద్యుచ్ఛక్తి లభరి వాడకంలో ఆంధ్రప్రదేశ్ అనేక రాష్ట్రాలకంటే వెనుకబడివుందని కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు ఇన్న ఇక్కడ చెప్పారు.

పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో తలసరి వాడకం 55 కాగా మహారాష్ట్ర, తమిళనాడువంటి రాష్ట్రాలలో 200 వుందని, అయినా భవిష్యత్ అవసరాలు దృష్టిలో పెట్టుకొని ఆ రాష్ట్రాలు అధికోత్పత్తికి ప్రణాళికలు వేస్తున్నాయని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జాతీయ సరాసరిగా 950 మెగావాట్ల విద్యుత్ అవసరంకాగా, 850 మెగావాట్ మాత్రం ఉత్పత్తి అవుతున్నది. అయినప్పటికీ వచ్చే ఎనిమిదేండ్ల కాలానికి రాష్ట్రానికి, సంవత్సరానికి 15 శాతం ఎక్కువ కావాలని అంచనా వేసినప్పటికీ, 1400 మెగావాట్ల విద్యుత్ అవసరమని మంత్రి చెప్పారు.

విద్యుత్ కొరతవలనే ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతి, పారిశ్రామిక రంగం లేవి కాకుండా, వ్యవసాయరంగంలో కూడా కుంటుపడుతున్నదని డాక్టర్ రావు అన్నారు.

ఈ సందర్భంగా, రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం కోర్కెను ప్రస్తావించి, అటువంటి కేంద్రాన్ని నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఏర్పాటు చేయవచ్చునని నిపుణుల సంఘం సూచించిందని, ఆ విషయంపై ఇంకా నిర్ణయం చేయలేదని కేంద్రమంత్రి చెప్పారు.

కొత్తగూడెంవద్ద నిర్మాణంలో వున్న రెండవ థర్మల్ విద్యుత్ యూనిట్‌గాక, 110 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల మరో రెండు యూనిట్లు ప్రారంభించబడుతున్నట్లు ఆయన చెప్పారు. నీటిమట్టపర్చుకున్న 400 మెగావాట్ల విద్యుత్ కేంద్రం విజయవాడ వద్ద ప్రారంభించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఒక్కొక్కటి 50 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల రెండు యూనిట్లు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద కట్టబడుతుంటాయి. అత్యవసర ఎస్టిమేట్లలో పనిచేయడానికి హైదరాబాద్, విశాఖపట్నంలవద్ద ఒక్కొక్కటి 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పవచ్చునని సూచించారు.

నెహ్రూ శంకుస్థాపన చేసినప్పటికీ, శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికానందుకు డాక్టర్ రావు విచారం వ్యక్తం చేశారు. ఇందువల్ల ప్రాజెక్టువ్యయంకూడా పెరుగుతున్నదన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి పథకాలలో పెద్దకోత

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — ఈ ఏడాది అయిదు లక్షలమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న కేంద్రం పథకం ఆర్థిక కారణాలవల్ల అమలు జరుపకపోవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గం చేపట్టిన ఆర్థిక చర్యల మూలంగా ఈ పథకం నిలుపుదల మందిగించాయి.

రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సహాయానికి సంబంధించి కూడా కేంద్రం కోత విధించవచ్చునని తెలుస్తున్నది.

గత డిసెంబరులో విధానసభ కాంగ్రెస్ సమావేశాల అనంతరం ఈ ఏడాది అయిదు లక్షల అదనపు ఉద్యోగాలు కల్పించబడుతున్నట్లు ప్రణాళికా సంఘం ప్రకటించింది. ఈ పథకంకింద అయిదవ ప్రణాళికలో 25 లక్షల మందికి అదనంగా ఉపాధి చూపించవలసి వుంది.

దీనికిగాను ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ ఈ ఏడాది వందకోట్లు కేటాయించాడు.

కేంద్ర మంత్రివర్గం ఆర్థిక చర్యలలో భాగంగా 40 కోట్ల రూపాయలు అదా చేయాలని ఆదేశిస్తున్నది.

24న బంద్‌కు ట్రేడ్ యూనియన్‌ల మద్దతు

హైదరాబాద్ సమావేశం నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 20 — ధరల పెరుగుదలకు నిరసనగా ఈ నెల 24న రాష్ట్రవ్యాప్త 'బంద్' జరపాలన్న అఖిలపక్ష కార్యాచరణ సమితి పిలుపుకు మద్దతు ఇవ్వాలని నిన్న ఇక్కడ జరిగిన వివిధ ట్రేడ్ యూనియన్‌ల సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ధరల విపరీతం, అక్రమ నిల్వదార్లు, బ్లాక్ మార్కెటీరు వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని కూడా సమావేశం ఖండించింది. చౌక డిపోల ద్వారా నిత్యావసర వస్తువులు సరఫరాచేయాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

పత్రికల ధర హెచ్చింపు సమస్య

శ్రీ గుజ్రాల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 20. పత్రికల ధరను పెంచడం సమర్థనీయం కాకపోతే ఎ మాత్రం పెంచడానికి ప్రభుత్వం అంగీకరించబోదని సమాచార శాఖ వేస మంత్రి శ్రీ గుజ్రాల్ ఇన్న ఇక్కడ స్పష్టంచేశారు.

అఖిలభారత పత్రికా సంపాదకుల సదస్సు ప్రసంగిస్తూ కలకత్తాలో 1972లో కొన్ని పత్రికలు ధరలు పెంచినందుకు వచ్చిన అందోళనను ప్రస్తావించారు. అప్పుడు ఆ పత్రికల ధర కంట్రోలు పద్ధతిలో పేర్కొన్న ధరలను మించివున్నాయని అన్నారు.

తప్పక చూడండి!
విజయవాడ: వినోదాలో...
152 వ రోజు
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
తాత-మనవడు
నిర్మాత: కె. రాఘవ
కథ, మాటలు, స్క్రీనుప్లే, దర్శకత్వం: వాసిరి నాగాయలమ్మవారు
తారకరామ థియేటర్

డాక్టర్లకు ఐ.ఎ.ఎస్. హోదా

న్యూఢిల్లీ, ఆగస్టు 20 — వేతన సంఘ సిఫారసులను ఆమోదించేముందు డాక్టర్లకు ఐ. ఎ. ఎస్. హోదా కల్పించాలని ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం ప్రభుత్వానికి విన్నవించి వేసింది

24 ఆగస్టు విడుదల!
దీపం థియేటర్సు సమర్పణ
విజయవాడ — శేషమహల్ A/c
వైజాగ్ — జగదాంబ Roman A/c
గుంటూరు — రంగమహల్
కాకినాడ — క్రౌన్‌టాకీస్
రాజమండ్రి — వీరభద్ర పిక్చర్ ప్యాలస్
పలూరు — వేదరాజ్ థియేటర్, (పునరంభ చిత్రం)





వైద్య నిపుణుల రాక !

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతినెల వస్తున్నారు. జామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, పలామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివాడు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించేవేళలు : ఉ॥ 8 నుండి సా॥ 4 వరకు—సంప్రదించునకు ఫీజు రు. 3.00

21	రాజమండ్రి — శాంతి విలాస్, మెయిన్ రోడ్
22	తాడేపల్లిగూడెం—శాంతివిలాస్, రైల్వేస్టేషన్ ఎదురుగా.
23	విజయవాడ—మోదరన్ కేఫ్, సామ్రాజ్యం చౌక్.
24	గుంటూరు—ఉడుపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	పరసరావుపేట — శ్రీనివాస లాడ్జి, కాలువకా ఆఫీసు వద్ద
26	ఒంగోలు—హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు — శ్రీ కోమల లాడ్జి, జె. పి. పీఠ.
28	తిరుపతి—హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ వద్ద.
29	చిత్తూరు—ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హై రోడ్డు.

Karthikeya Vaidyasalai,
PALAINI P. O. Tamil Nadu.

పండు వెన్నెల పానుపు చేసి పైటకొంగును వీవన వీచి వేడి ముద్దులు కానుక చేతురా చూడండి!
అంజలీ పిక్చర్స్ కంబైన్స్ వారి
భక్త తుకారాం
నిర్మాత: చి. మధుసూదనరావు
దర్శకత్వం: ఆదినారాయణరావు
అక్కినేని

తణుకు గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

R c No. 549/73 Dated 16-8-73

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆఫీసరు వారిచే 1973-74 సంవత్సరమునకు పంచాయతీ ట్రాక్టర్లకు కావలసిన అయిల్స్ సప్లయిచేయుటకు సీలు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది 4-9-73వ తేదీ పాదు గంటలు సా॥ 4.00వ వరకు తణుకు గ్రామ పంచాయతీ సెక్రటరీ ఆఫీసరువారిచే స్వీకరింపబడి అదేరోజున గం. 4.30 లకు టెండర్లు సమక్షమున తెరువబడును. ఇతర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

సా॥ నెం॥	వివరములు
1.	1973-74 సంవత్సరమునకు పంచాయతీ ట్రాక్టర్లకు కావలసిన H.S.D oil, C. oil, Engine oil, Distilled Water మరియు Greeze సప్లయి చేయుటకు

(సం) కె. లక్ష్మీపతిరావు,
సెక్రటరీ ఆఫీసరు.

5¾ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం, 1985

జారీ విలువ రూ. 100 శాతం

ఋణ సేకరణ 1973 ఆగస్టు 27న ప్రారంభమవుతుంది.

నుమారు రూ 11.75 కోట్ల మొత్తం వసూలుకాగానే నోటీసు లేకుండానే ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది ఎట్టి పరిస్థితిలోనూ 1973 ఆగస్టు 31న పనివేళ ముగింపు సమయాన్ని మించి ఋణ సేకరణ జరగదు.

దిగువ పేర్కొన్న కార్యాలయాలలో ఋణ సేకరణకు దరఖాస్తులు స్వీకరించబడతాయి :

ఎ. అహ్మదాబాదు, బెంగుళూరు బొంబాయి (పోర్టు మరియు బైకుల్లా) కలకత్తా హైదరాబాదు (సైఫాబాదు, సికింద్రాబాదు రోడ్, నెం. 6-1-68 బిల్డింగు కాన్పూరు, మద్రాసు నాగపూరు న్యూఢిల్లీ పాట్నాలలో వి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

బి. జైపూర్‌లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికానేరు, మరియు జైపూరు బ్రాంచి.

సి. హైదరాబాదు సికింద్రాబాదులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచి లన్ను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వ ట్రెజరీ పనులు నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర బ్రాంచీలు.

డి. (సి) అంశంలో పేర్కొన్న బ్యాంకులు లేనిచోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైన పేర్కొన్న కార్యాలయాలు, లేక బ్రాంచీల నుంచి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

వికాశవాణి

బుధవారం, ఆగస్టు 22

విజయవాడ

ఉ॥ 11.45 చిత్రతరంగిణి 2.10 తోలుబొమ్మల పాటలు, సా॥ 8.00 కథా, ప్రమాణాలు పెరిగాలంటే మాతృభాషలో బోధన అవసరమా? చర్చ, 9.15 డి. ఎల్. ఎస్. నిహెచ్. కృష్ణమూర్తి వయోలిన్, క్రొవ్వడి వేంకటరామయ్యంగారు. అన్నవరపు గోపాలం పఠనం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 8.00 కామాక్షి సుబ్రహ్మణ్యం, సా॥ 8.30 లలిత సంగీతం వి. వేణుగోపాల్ గుప్త, 8.45 మధుర స్మృతులు: రెండవ భాగం

హైదరాబాద్—బి

ఉ॥ 7.05 భావగీతాలు: విశారదే. సా॥ 7.50 ఇతరరాష్ట్రాల సంస్కృతిపై అనువాదాలు, 8.35 పాత్రమేటులో నేడు, 9.30 బలరాం వాతకీ: విశారదే.

మద్రాసు—ఎ

ఉ॥ 7.45 అన్. కిలాపజీ: గాత్రం, 12.04 పిలా కృష్ణమూర్తి, 2.30 కె. సుబ్రహ్మణ్యం, వీణ సా॥ 5.04 ఎస్. రఘు, ఎస్. రవి కీబోర్డు యుగళం, 9.45 హిందూస్థానీ సంగీతం: పద్మావతీరావు ఎట్యూడ్స్.

మద్రాసు—బి

ఉ॥ 7.15 పాశ్చాత్య సంగీతం, 7.45 రవీంద్ర సంగీత్, సా॥ 6.40 సంగీత: వాటికి రంగస్టి. జానకిరాం, 9.15 ఫ్యాలీ లైట, 9.30 పాశ్చాత్య సంగీతం.